# రైతులకు యాంత్రీకరణ ఆసరా..!

**త్వరితగతిన పూర్తవుతున్న పనులు,సమయం ఆదా**

**తక్కువ ఖర్చుతో చకచకా సాగుతున్న వైనం**

**వ్యవసాయ పనులకు యంత్రాలను ఆశ్రయిస్తున్న రైతులు**



*పరకాల-ప్రభాతవార్త:*

పంటలు చేతికొచ్చే సమయంతో పాటు పంటలు వేయడం మొదలుకొని పంటలను తొలగించడం వంటి పనులకు రైతులకు వ్యవసాయ పనిలో కూలీల పని చాలానే ఉంటుంది.గతంలో యాంత్రీకరణ అందుబాటులో లేనప్పుడు ఏ రకమైన వ్యవసాయ పనైనా రైతులు కూలీలతోనే చేయించేవారు.రానురాను కూలీల కొరత

4 వ పేజీలో




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 05, జూన్ 2024 — 16 పేజీలు


**దశాబ్ధం తర్వాత ఎగిరిన కాంగ్రెస్ జెండా**

**2,20,339 ఓట్ల మెజార్టీతో కడియం కావ్య గెలుపు**

**రెండోస్థానంలో ఆరూరి**

**మూడో స్థానంలో సుధీర్‌కుమార్**

**కథనోత్సవంలో ఓరుగల్లు కాంగ్రెస్**



# ఓరుగల్లు హస్తగతం...

8లో

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

చారిత్రాత్మకమైన ఓరుగల్లు ఎట్టకేలకు హస్తగతమైంది. దశాబ్ధం తర్వాత ఓరుగల్లుపై కాంగ్రెస్ జెండా ఎగురడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నయాజోష్ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2,20,339 ఓట్ల భారీ మెజార్టీతో బిజెపి అభ్యర్థి అరూరి రమేష్‌పై గెలుపొందగా బిఆర్ఎస్ అభ్యర్థి డా.సుధీర్‌కుమార్ మూడో స్థానంలోకి వెళ్లారు. 2009 సంవత్సరంలో నాడు సిరిసిల్ల రాజయ్య ఎంపిగా గెలుపొందగా, 2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి కడియం శ్రీహరి గెలుపొందిన విషయం విధీతమే. కాగా 2015లో ఎంపి పదవికి రాజీనామా చేయగా 2015 బైపోల్ ఎన్నికల్లో పసునూరి దయాకర్ బిఆర్ఎస్ నుండి గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికల్లోనూ పసునూరి దయాకర్ రెండోసారి విజయం సాధించగా పది సంవత్సరాల పాటు ఓరుగల్లు పార్లమెంట్ స్థానం బిఆర్ఎస్ వశమైన విషయం తెలిసిందే. కాగా 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్యంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే



8 వ పేజీలో

# మహబూబాబాద్‌లో కాంగ్రెస్ ఘన విజయం

- **3,49,165 ఓట్ల మెజారిటీతో బలరాంనాయక్ విజయం**
- **కాంగ్రెస్ గాలికి బీఆర్ఎస్ చతికిలపడింది**
- **కౌంటింగ్ కేంద్రం నుండి మధ్యలో వెళ్లిపోయిన బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు**
- **నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు**

**కాంగ్రెస్ ఎంపి బలరాంనాయక్**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ విజయఢంకా మోగించారు.లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ జిల్లాకేంద్రంలోని స్థానిక సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జరిగింది. ఉదయం 8గంటలకు ప్రారంభమైన కౌంటింగ్‌లో మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్‌కు మెజార్టీ వచ్చింది. అయితే బిజెపి అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ కౌంటింగ్ హాలుకు ఉదయం 8గంటలకు వచ్చి కొద్దిసేపు మాత్రమే ఉండి వెంటనే వెనుతిరిగారు. అదేవిధంగా బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత నాలుగు రౌండ్లు పూర్తి అయిన వెంటనే కాంగ్రెస్‌పార్టీ మెజార్టీ చూసి ఓటమిని ఒప్పుకొని వెనుతిరిగి వెళ్లింది. కాంగ్రెస్‌పార్టీ గాలికి బిఆర్ఎస్ పూర్తిగా చతికిలపడింది. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులు కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయారు. బలరాంనాయక్ మద్యలో బయటకు వచ్చి గెలిచినట్లేనని చెప్పుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. కౌంటింగ్ పూర్తి అయిన పిదప





# 'హస్తం' జయకేతనం

2లో..

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఓరుగల్లు ఓటర్లు 'చేయి'కి జై కొట్టారు. 20 రోజులు ఉత్కంఠకు తెరపడింది. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్, మహబూబాబాద్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. అసెంబ్లీ ఎన్నికల వల్లే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గాలీ విచింది.

**రెండు పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ కైవసం**

**వరంగల్ ఎంపీగా కడియం కావ్య విజయం**

**మహబూబాబాద్‌లో బలరాం నాయక్ జయకేతనం**

**రెండో స్థానంలో బీజేపీ**

**సిట్టింగ్ బీఆర్ఎస్‌కు మూడో స్థానం**

ఓరుగుల్లు పరిధిలో రెండు స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. వరంగల్ ఎంపీగా కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీగా బలరాం నాయక్ విజయకేతనం ఎగురవేశారు. కడియం కావ్య 2,17లక్షల ఓట్ల మెజారిటీతో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌పై విజయం సాధించారు. మంగళవారం ఉదయం ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో మొదటి నుంచే కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఆధిక్యం ప్రదర్శించారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ రెండో


# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

**కాలుష్య రహిత ప్రపంచ ఏర్పాటుకు నడుం బిగిద్దాం**

**మన భూమి మన భవిష్యత్తు**

**భూమి పైన జీవజాలం అంతరించిపోనుందా..**

**నేడు పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**



*నల్లబెల్లి, ప్రభాతవార్త*

నేటి ప్రపంచం కలుషిత, కాలుష్య, కూరల్లో చిక్కుకొని కొట్టి మిట్టా డుతుంది. ప్రపంచాన్ని పర్యావరణ సమతుల్యం వైపు నడిపించాలంటే వృక్ష సంపద పెంపుతో పాటు ప్లాస్టిక్ రహిత సమాజం వైపు అడుగు వేస్తేనే అది సాధ్యమవుతుంది.ఈ పర్యావరణ సమతుల్యత పర్యావరణ రక్షణ కోసం ప్రపంచాన్నే మన

5 వ పేజీలో

# 'హస్తం జయకేతనం

మొదటి పేజీ తరువాయి

స్థానం, బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ మూడో స్థానంలో నిలిచారు. సగం రౌండ్లు పూర్తయ్యేటప్పటికే వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లిపోయారు.

**సొంత గడ్డపై అరూరికి చుక్కెదురు..**

వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ మొదట గట్టిపోటీ ఇచ్చిన తర్వాత రౌండ్‌లో వెనుకబడిపోయారు. సొంత గడ్డ వర్ధన్నపేటలోనే చుక్కెదురైంది.



ఇక్కడ కాంగ్రెస్‌కు భారీ మెజారిటీ వచ్చింది. ఇక్కడ రెండు సార్లు భారీ మెజారిటీతో గెలిచిన ఆయన అసెంబ్లీ ఫలితమే రిపీట్ అయింది. వర్ధన్నపేట నియోజకవర్గ ఓటర్లు మళ్లీ అరూరిని అంగీకరించలేదని ఫలితాలు చూస్తే తెలుస్తోంది.

**పశ్చిమ, తూర్పులో కమలం వికాసం..**

వరంగల్ అర్బన ప్రజలు కమలం వైపే మెజారిటీ ఓటర్లు మొగ్గు



చూపారు. వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గలే ముందు నుంచి అనుకున్నట్లుగా బీజేపీకి జై కొట్టారు. మిగతా ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ లీడ్ సాధించింది.

**స్టేషన్‌ఘన్‌పూర్, భూపాలపల్లిలో కాంగ్రెస్ జోరు..**

స్టేషన్‌ఘన్‌పూర్, భూపాలపల్లి ఓటర్లు హస్తం వైపు ఉన్నారు. అన్ని నియోజకవర్గాల కంటే ఇక్కడి ఓటర్లు కాంగ్రెస్ మెజారిటీ ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి పార్టీ మారడం, కాంగ్రెస్ నుంచి కూతురుకు టికెట్ తెచ్చుకోవడంతో..భారీగా వ్యతిరేక ఓటు పడుతుందని అంతా అనుకున్నారు. కానీ, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ నియోజకవర్గ ప్రజలు కడియం శ్రీహరి, కావ్యను ఆదరించారు. అధిక మెజారిటీ ఇచ్చారు. అలాగే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఏ మాత్రం తగ్గకుండా అదే హవా చూపారు. అలాగే పరకాల నియోజకవర్గంలో కూడా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఓట్లు రాబట్టడంలో సక్సెస్ అయ్యారు. ఇక్కడ బీజేపీ రెండో స్థానం వచ్చింది. పాలకుర్తి నియోజకవర్గంలో స్థానిక



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మళ్లీ అదేస్థాయిలో కాంగ్రెస్‌కు ఓట్లు రాబట్టడంలో సఫలీకృతమయ్యారు. కానీ, ఇక్కడ మాజీ మంత్రి దయాకర్‌రావు మొదటి నుంచి ప్రచారంలో ముందంజలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లు రాబట్టలేకపోయారు.

కారు బేజారు..

పదేళ్ల అధికారంలో ఉండి.. గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. రెండు సిట్టింగ్ స్థానాలు కోల్పోయింది. వరంగల్‌లో హ్యాట్రిక్ విజయం సాధించిన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ప్రతీ నియోజకవర్గంలో వెనుకబడి పోయింది. అలాగే మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ మాలోతు కవిత కనీసం పోటీ ఇవ్వలేదు.



**కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు..**

చాలా కాలం తర్వాత వరంగల్, మహబూబాబాద్ ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. బాణా సంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. డాన్స్‌లు చేస్తూ ఆనందోత్సవాల్లో మునిగి తేలారు.

**కావ్యకు ధ్రువపత్రం అందజేత..**

ఎంపీగా గెలుపొందిన కడియం కావ్యకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ పి. ప్రావీణ్య శుభాకాంక్షలు తెలిపి విజయం సాధించినట్లు ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్, గండ్ర సత్యనారాయణ, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నాయకులు పాల్గొన్నారు.

**ఎన్నికల్లో పోలైన ఓట్లు : 12,56,301**
**కడియం కావ్య(కాంగ్రెస్) : 5,81,294**
**అరూరి రమేష్(బీజేపీ) : 3,60,955**
**సుధీర్‌కుమార్(బీఆర్ఎస్) : 2,32,033**

## చంటి భద్రయ్యను పరామర్శించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షుడు భద్రయ్య

వెంకటాపూర్, జూన్ 4, ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సీనియర్ దళిత నేత చంటి భద్రయ్య మాతృమూర్తి చంటి నర్సమ్మ (90) ఇటీవల అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న ఎన్‌హెచ్ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య వెంకటాపూర్ కు చేరుకొని మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కృష్ణ యాదవ్, మండల అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు జక్కరాజు నారాయణ రావు, పెరుక కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య గుజ్జుల రాజయ్యకు నివాళులు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 4 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీ అర్థశాస్త్రవు విభాగపు విశ్రాంత ఆచార్యులు



ఆచార్య గుజ్జుల రాజయ్య సోమవారం మధ్యాహ్నం మృతిచెందారు. మంగళవారం రోజున అర్థశాస్త్ర విభాగపు అధిపతి ఆచార్య సురేష్‌లాల్ ఆధ్వర్యంలో రాజయ్య ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రొ.రాజయ్య అర్థశాస్త్రపు విభాగపు అధిపతిగా, పాఠ్యప్రణాళిక అధ్యక్షుడిగా అభివృద్ధి అధికారిగా, యుజిసి ప్రిన్సిపాల్‌గా గతంలో పనిచేశారని క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌లాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్రపు విభాగపు అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ రాజేష్, డాక్టర్ రమేష్, బోధనేతర సిబ్బంది కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ మట్టి రవాణా

### పట్టపగలే జేసీబీతో చెరువులో నుంచి మట్టి రవాణా
### అధికారుల పర్మిషన్ ఉందంటూ తవ్వకాలు

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండల పరిధిలో అక్రమార్కుల అక్రమ మట్టి రవాణా ఆగడం లేదు.మట్టి కోసం వారు గ్రామాల్లోని చెరువులనే టార్గెట్ చేస్తున్నారు. రాజకీయ పలుకుబడితో కొందరు కాంట్రాక్టర్లు అనుమతులు లేకున్నా అక్రమంగా మట్టి రవాణా చేస్తూ చెరువులను ప్రమాదభరితంగా మారుస్తున్నారు.ఈ అక్రమ మట్టి తవ్వకాలను స్థానిక ప్రజలు అడ్డుకున్నా అక్రమ మట్టి రవాణా మాత్రం ఆపడం లేదు.మండల పరిధిలో అక్రమ మట్టి రవాణాపై పత్రికల్లో సైతం కథనాలు వస్తున్నా అక్రమార్కుల ఆగడాలు ఆపడం లేదు,అధికారులు నిఘా పెంచి చర్యలు తీసుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ప్రభుత్వం మారినా అక్రమ మట్టి దందా ఆగడం లేదని అంటున్నారు.మండలంలోని పులిగిల్ల గ్రామంలోని తుమ్మలకుంట చెరువులో గురువారం పట్టపగలే జేసిబితో మట్టిని తవ్వుతూ టిప్పర్లతో రవాణా చేస్తున్నారు.గ్రామంలోని గ్రామస్తుడు అడ్డుకొని ప్రశ్నించగా అధికారుల పర్మిషన్ ఉందంటూ అక్కడున్న సూపర్వైజర్ అడిగిన గ్రామస్తునితో వాగ్వివాదానికి దిగాడు. గ్రామస్తులను సైతం లెక్క జేయకుండా అక్రమంగా చెరువుల్లోంచి మట్టి





తవ్వుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**అక్రమ తవ్వకాలు ఆపాలి - ఇనగాల సాంబయ్య,పులిగిల్ల గ్రామస్తుడు**

అనుమతులు లేకుండా గ్రామంలోని తుమ్మలకుంట చెరువులో నుండి నాలుగు రోజుల నుండి మట్టి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని గ్రామానికి చెందిన ఇనగాల సాంబయ్య తెలియజేస్తున్నారు.జేసిబితో చెరువును లోతుగా తవ్వుతూ చెరువును ప్రమాదకరంగా మారుస్తున్నారని ఆపే ప్రయత్నం చేసినా ఆపడం లేదంటూ సదరు కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల పర్మిషన్ ఉందటూ తనపై దర్బషలాడుతున్నట్టుగా ఆయన ఆరోపిస్తూ సంబంధిత అధికారులు అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రాజకీయ పార్టీల గెలుపు సంబురాలు

*గూడూరు, జూన్ 4, ప్రభాతవార్త*





పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో తమ పార్టీ, అభ్యర్థుల గెలుపును హర్షిస్తూ బిజెపి, కాంగ్రెస్, టిడిపిల ఆధ్వర్యంలో గూడూరు మండలంలో మంగళవారం విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆయా పార్టీల శ్రేణులు కుంకుమలు చల్లుకొని ర్యాలీలు నిర్వహించి బొడ్రాయిల వద్ద పూజలు చేసారు. ఇందులో భాగంగా కాంగ్రెస్‌పార్టీ మానుకోట ఎంపి అభ్యర్థి పోరిక బలరాంనాయక్ 3 లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ మండల, బ్లాక్ శాఖల ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఆకుపచ్చ రంగులు చల్లుకొని బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, బొల్లికొండ మధు, శివరాత్రి సంపత్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఎ తిరిగి ప్రభుత్వాన్ని నెలకొల్పే మెజారిటీ సాధించడం, తెలంగాణాలో ఎనిమిది స్థానాల్లో విజయఢంకా మోగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా పేల్చారు. రంగులు చల్లుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్, నాగరాజులతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి విజయదుందుభి మ్రోగించి చంద్రబాబునాయుడు తిరిగి సిఎం కాబోతున్న క్రమంలో మండలానికి చెందిన టిడిపి శ్రేణులు కూడా మంగళవారం సంబురాలు జరుపుకున్నాయి. ఈమేరకు గూడూరు బస్టాండ్ సెంటర్‌లో, అయోధ్యాపురంలో బాణాసంచా పేల్చి నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో బొల్లికొండ శ్రీను, వంగపండ్ల మల్లేష్, చిన్నకోటయ్య, అనపురపు యాకయ్యలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.




## పార్టీ శ్రేణుల కృషి అభినందనీయం

*గూడూరు, జూన్ 4, ప్రభాతవార్త*

మహబూబాబాద్ పార్లమెంట్ స‌భ్యుడిగా పోరిక బలరాంనాయక్ భారీ మెజారిటీతో మరోమారు గెలవడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు హర్షం వ్యక్తం చేసారు. గూడూరు మండలం నుండి గత అసెంబ్లీ ఎన్నికల మెజారిటి కన్నా పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ ఎక్కువగా వచ్చే విధంగా కృషి చేసిన పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌పార్టీ విజయఢంకా మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. మానుకోట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇదే విజయోత్సాహంతో స్థానిక ఎన్నికల్లో అంకితభావంతో కృషి చేసి మండలాన్ని ఎంపికి, ఎమ్మెల్యేకు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా బలరాంనాయక్‌కు వాంకుడోతు కొమ్మాలు అభినందనలు తెలిపారు.



## కేసముద్రంలో కాంగ్రెస్ సంబురాలు

*కేసముద్రం, జూన్ 4, ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల్లో మూనుకోట ఎంపిగా బలరాంనాయక్ గెలుపు పట్ల కాంగ్రెస్‌పార్టీ కేసముద్రం మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. పట్టణ కూడలిలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. బలరాంనాయక్‌కు భారీ మెజారిటీ ఇచ్చిన ఓటర్లందరికి, కృషి చేసిన ఎమ్మెల్యే మురళీనాయక్, పార్టీ శ్రేణులందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పోలెపల్లి వెంకట్‌రెడ్డి, మాదాసు సారంగం, సంకేపల్లి నారాయణరెడ్డి, కాటం రాంరెడ్డి, బుర్ర నాగిరెడ్డి, వేముల వెంకట్‌రెడ్డి, శ్రావణ్, రాంబాబు, శ్రీశైలం, కోటేశ్వర్, ఉపేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## గంగారంలో విజయోత్సవ ర్యాలీలు

*గంగారం, జూన్ 4, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ మానుకోట పార్లమెంట్ అభ్యర్థిగా పోరిక బలరాంనాయక్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏజెన్సీలోని గంగారం మండలంలోమండలపార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవర్యాలీ నిర్వహించారు. గంగారం మండలం కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో విజయోత్సవరాల్యాలీలు నిర్వహించారు. బాణా సంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, వైస్‌ఎంపిపి ముడిగ వీరభద్రపోతయ్య, జెడ్పీటీఇ ఈసం రమ, కొమురయ్య, సారయ్య, తదితర పార్టీనాయకులు పాల్గొన్నారు.

## బండి గెలుపుపై బీజేపీ సంబరాలు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



బండి సంజయ్ గెలుపుపై బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరిపారు. మంగళవారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పృధ్వి గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ 18వ లోక్ సభ సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడంలో బీజేపీ కార్యకర్తలు కాషాయ జెండాలతో ర్యాలీ నిర్వహించి బాణాసంచ కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల కొమురయ్య, హనుమకొండ బీజేపీ కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్, ఊస కోయిల కిషన్, బీజేప మహిళా మోర్చా అధ్యక్షురాలు అంబీర్ కవిత, బీజేవైఎం నాయకులు అయితే సాయి తేజ, గుండు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పవర్ స్టార్ అభిమానుల సంబరాలు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

సినీ హీరో పవన్ కళ్యాణ్ అభిమానులు సంబరాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా పిఠాపురం నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుపొందడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాడుగుల మహేష్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం జనసేన నేత జై మాడుగుల శ్రీనివాస్, జిల్టన్ శివ తదితర అభిమానులు పాల్గొన్నారు.



## బొడ్రాయి వద్ద నాయకుల పూజలు

*గూడూరు, జూన్ 4, ప్రభాతవార్త*



మానుకోట ఎంపిగా బలరాంనాయక్ భారీ మెజారిటితో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆపార్టీ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని బొడ్రాయి వద్ద సంబురాలు జరుపుకొని పూజలు చేసారు. అంతకు ముందు గూడూరు మండల కేంద్రంలో కూడా వీరు విజయోత్సవ బైక్‌ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా పేల్చారు. మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మేర్గు మధు, భూపతి శ్రీను, రమేష్, కుమారస్వామి, సారయ్య, వివేక్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బలరాంనాయక్ గెలుపు పట్ల పిఎసిఎస్ చైర్మన్ హర్షం

*గూడూరు, జూన్ 4, ప్రభాతవార్త*



మహబూబాబాద్ ఎంపిగా దాదాపు మూడున్నర లక్షల భారీ మెజారిటీతో పోరిక బలరాంనాయక్ గెలుపు పట్ల గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి, వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిలతో పాటు జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావులు హర్షం వ్యక్తం చేసారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో బలరాంనాయక్ గెలుపు కొరకు కృషి చేసిన పార్టీ శ్రేణులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గూడూరు మండలం నుండి సుమారు 11 వేల మెజారిటి అందించినట్లు వారు తెలిపారు. వారి వెంట యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న తదితరులు ఉన్నారు. మంగళవారం రోజు మూనుకోటలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో కూడా వీరు పాల్గొన్నారు.

# రైతులకు యంత్రాంగం ఆసరా..!

**మొదటి పేజి తరువాయి :**



పంటలు చేతికొచ్చే సమయంతో పాటు పంటలు వేయడం మొదలుకొని పంటలను తొలగించడం వంటి పనులకు రైతులకు వ్యవసాయ పనిలో కూలీల పని చాలానే ఉంటుంది.గతంలో యాంత్రీకరణ అందుబాటులో లేనప్పుడు ఏ రకమైన వ్యవసాయ పనైనా రైతులు కూలీలతోనే చేయించేవారు.రానురాను కూలీల కొరత పెరగడంతో పాటు కూలీల రేట్లు విపరీతంగా పెరగడంతో కూలీల కొరతను అధికమించేందుకు రైతులు ప్రతి పనికి వీలైనంతగా యంత్రాలు లేదా ట్రాక్టర్ల ద్వారా పనులను చేపడుతూ యాంత్రీకరణ వైపు చూస్తున్నారు.దుక్కిదున్నడం మొదలుకొని పంటను వేయడం,వేసిన పంటలను నూర్పిడి చేయుట,పంటను ఇంటికి తీసుకు రావడానికి,పంటను మార్కెట్ యార్డులకు తరలించడానికి ప్రతి పనిని యంత్రాల ద్వారా చేపడుతూ రైతులు యాంత్రీకరణపై ఆధార పడు తున్నారు.రైతులు ఎక్కువగా పత్తి, వరి, మిరప,జొన్న పంటలను ఎక్కువగా సాగు చేస్తారు.కూలీల కొరత అధికంగా ఉండటంతో రైతులు యంత్రాలపై ఆధారపడాల్సి వస్తుంది.మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీల కొరతతో ఇబ్బందులే పడుతున్న రైతులకు అందుబాటులో ఉన్న యంత్రీకరణపే వినియోగించుకుంటూ వ్యవసాయ పనులను తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు.యంత్రాల ద్వారా వ్యవ సాయ పనులు చేసుకోవడానికి కొంత ఖర్చు ఎక్కువయినప్పటికీ అనుకున్న రోజు పనులు చేసే వీలు చేపడుతూ పంటలను వేయడం, తీయడం వంటి పనులను ట్రాక్టర్ ద్వారా మిషన్ ద్వారా చేపడుతున్నారు.కూలీల కొరతతో వ్యవసాయనికి దూరమైన రైతులు కూడా నూతన యాంత్రీకరణ పరికరాల రాకతో మళ్లీ వ్యవసాయ చేస్తూ యంత్రాలతో పనులు చేసుకుంటున్నారు.

**పత్తికర్ర తీయడం నుంచి మొదలు...**

రైతులు ఖరీఫ్‌కు వ్యవసాయ చేన్లను సిద్దం చేయడానికి సీజన్‌కు ముందుగానే గతంలో ఎడ్లను అరకగా సిద్దం చేసుకొని పొలంలో అడుగుపెట్టి పత్తికర్రలు తీసివేసి పొలాన్ని దున్నేవారు.ఇప్పుడు యంత్రాల ద్వారా పనులు చేయడం ద్వారా రైతులు పత్తికర్రలు తీయడం మొదలుకొని ట్రాక్టర్ల ద్వారా ప్రత్యేక మిషన్ల ద్వారా పత్తికర్రలు తీసివేస్తూ ఖరీఫ్‌కు సిద్దం చేస్తున్నారు.పత్తికర్రలు తీయడానికి కూలీల కొరత ఎక్కువ ఉండటంతో రైతులు ట్రాక్టర్ల ద్వారా పత్తికర్రలు తీయడానికి మొగ్గు చూపు తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌కు పత్తికర్రలను తీయడానికి,దగ్గర పోగు చేయడానికి ఎకరానికి రైతులు 1500 నుంచి 2000 రూపాయల వరకు చెల్లిస్తున్నారు. దుక్కిదున్నడానికి ఎకరాకు 1500రూపాయలు చెల్లించి దున్నడం,తద్వారా భూమి చదును కోసం రోటవేటర్‌కు ఎకరాకు 1800 రూపాయలు ఇలా రైతులు ప్రతి పనికి యాంత్రీకరణ వినియోగించుకుంటూ పనులను పంటలను సాగు చేయడానికి వినియోగించుకుంటున్నారు.

**పంట చేతికి వచ్చి మార్కెట్‌కు తరలించే వరకూ...**

మండలంలో రైతులు సాగు చేసిన పత్తి, మిరప, వరి, మొక్కజొన్న పంటలను సాగు చేయడానికి యాంత్రీకరణను ఉపయోగించుకున్నా పంట చేతికి వచ్చే సమయంలో కూడా కూలీల కొరత తీవ్రంగా ఉండటంతో హార్వెస్టర్‌ల ద్వారా పంటలను కోసి నూర్పిడి చేపడుతున్నారు.కూలీల కొరత కారణంగా అందరి రైతుల పంటకు ఒకేసారి కోతకు రావడంతో రైతులు కూలీలు దొరక్కా ఉక్కిరిబిక్కిరి అయ్యేవారు.యంత్రాల రాకతో కూలీల ద్వారా 5 నుంచి 6 రోజుల వరకు పట్టే పనిని ఒకే రోజు చేసే అవకాశం ఉన్నందునా కూలీల కొరతకు ప్రత్యామ్నాయంగా యాంత్రాలు అన్నదాలకు ఆసరగా నిలువడంతో మరింత మంది యువరైతులు వ్యవసాయం చేయడానికి ముందుకు వస్తూ యాంత్రీకరణ ద్వారా వ్యవసాయం చేయడానికి మొగ్గు చూపుతున్నారు.

# పంటల భీమా పథకం అమలు జరిగేనా?

## -ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేరేనా...

*పరకాల-ప్రభాతవార్త:*

ప్రకృతి వైపరీత్యాలు,అకాల వర్షాలు,వడగండ్ల వానలు,చీడపీడలు పంటలకు నష్టం కలిగించినప్పుడు ప్రభుత్వపరంగా రైతులను ఆదుకునేందుకు గతంలో రైతు భీమా పథకం అమల్లో ఉండేది.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పంటల భీమా పథకం అమలుకు నోచుకోవడం లేదు.ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటల భీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటనలు జారీ చేయడం,ఆ మేరకు విధి విధానాలను రూపొందించాలని అధికారులను కోరడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట భీమా విషయాన్ని పట్టించు కోక పోవడంతో రైతులు 10 సంవత్సరాలుగ పంటలు నష్టపోయినప్పుడు భీమా పొందకుండా ఇబ్బందులకు గురయ్యారు.కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా పేరుతో ఈ పథకాన్ని కొనసాగిస్తోంది.రైతులు నామమాత్రం ప్రీమి యం చెల్లిస్తే రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు మిగితా,ప్రీమియంను చెల్లించి ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందాన్ని కుదుర్చుకొని ఫసల్ భీమా పథకాన్ని అమలు చేసే వారు.మండలంలో వానాకాలం, యాసంగి పంటల కాలంలో సుమారు 54వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగువుతున్నాయి.ముఖ్యంగా పత్తి,వరి పంటలతో పాటు ఉద్యానవన పంటలైన మామిడి పంట కూడా సాగు అవుతోంది.పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వ పరంగా ఇప్పటివరకు గత 10 సంవత్సరాల కాలంలో ఎలాంటి ఆసరా లభించలేదు.భీమా సౌకర్యం అమలు జరిగితే పంట నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీలు పంట నష్టాన్ని అంచనా వేసి అధికారులు అందించే నివేదిక ఆధారంగా పంట నష్టపరిహారం చెల్లించే వారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫసల్ భీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించడంతో జిల్లా రైతులు ఫసల్ భీమా పథకం కోసం ఎదురు చూస్తున్నారు. వానకాలం పంటల సాగు ఈనెల నుండి మొదలుకానున్న నేప థ్యంలో వెంటనే ఫసల్ భీమా పథకాన్ని అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# 8వ తేదీన ములుగులో జాతీయ లోక్ అదాలత్

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్*




ములుగు, జూన్ 4, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలోని కోర్టులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8 వ తేదీన లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ జేవ అధికార సంస్థ ములుగు టి. కన్నయ్య లాల్ తెలియజేశారు. కాబట్టి కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగదాల కేసులు, మోటర్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ మరియు కుటుంబ తగదాల కేసులు, బ్యాంకు చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కేసులు, ఇన్సురెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరం కేసులు, ట్రాఫిక్ ఈ చాలన్ కేసులు మరియు ప్రి లిటిగేషన్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొన సాగించాలని తెలియజేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయ వాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియ జేస్తున్నాము, ఈ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు ఇప్పటికే పోలీసు అధికారులతో పబ్లిక్ ప్రాసి క్యూటర్లతోను, ఎక్సైజ్ శాఖ అధి కారుల తోను, ఇన్సురెన్స్ అధికా రులతోను, న్యాయవాదుల తోనూ, బ్యాంకు మరియు చిట్ ఫండ్ మేనే జర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని సీనియర్ జడ్జి తెలిపారు. ఇప్పటి వరకు ములుగు జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 332 కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశామని అన్నారు. వీటిలో క్రిమినల్ 155, ఎన్ఐ యాక్ట్ 45, ఎంఎసిటి 20, వివాహ సంబంధిత 57, అదర్ సివిల్ కేసులు 45, ఈ పెట్టి కేసులు 10, ప్రీ లిటిగేషన్ బ్యాంకు / బిఎస్ఎన్ఎల్ 117 జిల్లా వ్యాప్తంగా ఈ కేసులను పరిష్కరించుటకు 3 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో వివిధ జిల్లాల పోలీస్ అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయవాదులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర అనిర్వచనీయమని ఆయన తెలిపారు.

# పార్టీ శ్రేణుల్లో దడ !

## -ప్రజలు టీవీల కాడా !

## -ఎంపీ ఫలితాలపై ఉత్కంఠ

*పరకాల-ప్రభాతవార్త:*

లోక్ సభ ఎన్నికల ఫలితాల లెక్కింపు ఉదయం 8గంటలకే ప్రజలు పార్టీ శ్రేణులు ఉత్కంఠతో టీవీల ముందుకు చేరారు.అయితే మూడు ప్రధాన పార్టీలకు చెందిన పరకాల ప్రాంత నాయకులు దడ పుట్టిస్తున్న వచ్చే ఫలితాల కోసం నిరీక్షిస్తూ కూర్చున్నారు.ముఖ్యంగా ప్రజల కంటే ఆయా పార్టీల దిగువ శ్రేణి నాయకులలోనే ఆతృత కనిపించింది.ఒక్కొక్క రౌండ్‌లో అనూహ్యంగా పెరుగుతున్న మెజారిటీతో ఆయా పార్టీల అభ్యర్థులు ముందంజలో ఉండడంతో కేరింతలు కొట్టారు.ఊహించిన దానికన్నా ఒక్కొక్క పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని ఎన్నికల సమ యంలో ముమ్మరంగా ప్రచారాలను పోటా పోటీగా కొన సగాంచాయి. ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో దిగువ శ్రేణి గ్రామీణ ప్రాంత నాయ కులను ప్రోత్సహించే విధంగా ఆయా పార్టీలు ప్రకటించడం గమనార్హం. రాష్ట్రంలో మెజారిటీ ఎవరికీ,కేంద్రంలో అధికారం ఎవరిది అన్న రీతిలో ఆయా పార్టీల శ్రేణులు టేన్షన్‌లో ఉండిపోయారు.అయితే దేశ వ్యాప్తంగా అయితే నేమి? రాష్ట్ర వ్యాప్తంగా అయితేనేమి విభిన్న రీతిలో అనూహ్య రీతిలో తీర్పు ఇచ్చారని పరకాల ప్రాంత వాసులు చర్చించు కుంటున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిన జోష్‌కు భిన్నంగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రావడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది.

# పాఠ్య పుస్తకాలు పాఠశాల ప్రారంభంనాటికి అందిచాలి

## అమ్మా ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తిచేయాలి

*కొత్తగూడ జూన్ 4 ప్రభాతవార్త*



పాఠశాలలు పునంః ప్రారంభం నాటికి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఏక రూప దుస్తులు అందించాలని జిల్లా శాఖధికారి పి రామారావు అన్నారు. మంగళవారం కొత్తగూడ,గంగారం మండలాలను పందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల తరగతి వారి విషయ సూచికలపై అవగాహన కలిగి ఉండేలా విషయ సూచిలక సమూహ బుక్లేట్ మండల విద్యాశాఖాధికారుల వద్ద ఉండాలని సూచించారు. అలాగే అమ్మా ఆదర్శ పాఠశాలల మరమత్తులను పరిశీలించి త్వరి తగతిన పనులు పూర్తి చేయాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచి ంచారు.బడి బాట కార్య క్రమంలో భాగంగా గ్రామంలోని బడి ఈడు పిల్లలను వారి తల్లిదండ్రులకు వివరించి పాఠశాలకు పిల్లలను చేరించాలని సూచి ంచారు.ఈ కార్య క్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి కడియం కావ్యకు శుభాకాంక్షలు

*పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త*



వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రత్య ర్థులను చిత్తుగా ఓడించి 2,20,339 భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ ఎంపి డాక్టర్ కడియం కావ్యకు పలు వురు శుభా కాంక్షలు తెలిపారు. మొట్ట మొదటిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ గుండా ప్రకాశరావు మర్యాద పూర్వకంగా కలిసి ఎంపి కావ్యకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు ఉన్నారు.

# బలరామ్‌నాయక్ గెలుపు కాంగ్రెస్ నాయకుల పనితీరుకు నిదర్శనం

### -టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్

*నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి బలరామ్‌నాయక్ విజయం కాంగ్రెస్ కార్యకర్తల పనితీరుకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బలరామ్‌నాయక్ గెలుపు కోసం ఎంతో కష్టపడి పనిచేశారని, నాయకులు కార్యకర్తల శ్రమను గుర్తించాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో నర్సంపేట నుంచి 50వేలకు పైగా మెజార్టీ వచ్చిందంటే అది ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి వల్లనే అని అన్నారు. మాధవరెడ్డి ఆదేశాలతో కార్యకర్తలు, నాయకులు ఎంతో కమిట్మెంట్‌గా కలిసి మెలిసి పనిచేసి విజయానికి దోహదపడ్డారన్నారు. మాధవరెడ్డిలాంటి కమిట్మెంట్ ఉన్న నాయకుడిని రాష్ట్ర నాయకత్వం కానీ, దేశ న్యాయకత్వం కాని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రాణంగా భావించి పార్టీ ఎదుగుదల కోసమే మాధవరెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అదిష్టానం టిక్కెట్ కేటాయించకున్నా కూడా స్వాతంత్ర్య అభ్యర్థిగా భరిలో నిలిచి మాధవరెడ్డి అనూహ్య విజయాన్ని సాధించారని అన్నారు. అయినప్పటికి అప్పుడు అధికారం చేపట్టిన టిఆర్ఎస్ పార్టీలో చేరకుండా రాహుల్‌గాంధీ సమక్షంలో సొంత పార్టీలో చేరి ఏఐసిసి సభ్యునిగా ఉంటూ రాష్ట్రంలో, జిల్లాలో పార్టీని పటిష్టం చేస్తూ నర్సంపేటలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికి, ప్రజల మధ్యనే ఉంటూ కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశాడన్నారు. ఆయన కృషి ఫలితంగానే ఆయన మీద నమ్మకంతో ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో మరోసారి



గెలిపించాలన్నారు. ఆ రెండు నెలలుగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఎంపి ఎన్నికలలో బలరామ్‌నాయక్‌ను బలపర్చి ఆయన గెలుపు కోసం అహర్నిషలు కృషి చేసిన మాధవరెడ్డి నాయకత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం కోసం పార్టీలు పిరాయించకుండా నిజాయితీగా ఉండే మాధవరెడ్డి లాంటి సమర్థత కలిగిన నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర, జాతీయ నాయకులపై ఉందన్నారు. బలరామ్‌నాయక్ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం, పర్యావరణాన్ని రక్షిద్దాం

**మొదటి పేజి తరువాయి :**

మన భారతదేశం వైపు చూసే విధంగా మన దేశంలోని శాస్త్రవేత్తలు మేధావులు వన ప్రేమికులు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. పర్యావరణాన్ని రక్షిద్దా కాలుష్య రహిత ప్రపంచాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో నేటి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయుడు ఓదెల చంద్రమౌళితో ప్రభాతవార్త ముఖాముఖి ప్రత్యేక కథనం. సమస్త ప్రాణకోటికి పుట్టినిల్లు మన భూమి అటువంటి భూమి నేడు చావు బతుకులు మధ్య కొట్టుమిట్లాడుతుంది. భూమిని తల్లిగా భావించే భారతీయ సంస్కృతి అది నేడు అభివృద్ధి పేరిట మన భూమిని మనమే నాషనం చేస్తున్నాము. విచ్చలవిడి ప్లాస్టిక్ వాడకం, ఫోన్ రేడియేషన్. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భూమి గురించి కొన్ని ఆసక్తికర విషయాలు... ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఎందుకు జరుపుకుంటాం నేటి పారిశ్రామిక విప్లవంతో భూమి అంతం తప్పదా. ప్లాస్టిక్ ప్రధాన సమస్య.... భూమి అంతం తప్పదా. ఫోన్ రేడియేషన్ కారణంగా అరుదైన జీవజాతులు ప్రపంచంలో అంతరించి పోతూనే ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణలో



భారతదేశం భూమిని కాపాడటం ప్రతి పౌరుని బాధ్యత రోజు రోజుకు పర్యావరణంలో గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీంతో అకాల వర్షాలు తీవ్రమైన ఎండలు, తీవ్రమైన కరువు ఇలా ఎన్నో బీభత్సాలకు కారణం పర్యావరణంలో వచ్చే మార్పులే. పర్యావరణంలో మార్పులు సంబవించుటకు కారణం మనుషులు చేసేటువంటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం పలు రకాలుగా జరుగుతుంది. గ్రీన్ హౌస్ గ్యాస్‌లో ఫ్యాక్టరి నుంచి వచ్చేటువంటి ప్రమాదకరమైనటువంటి రసాయనాలు, వాటితో పాటు రైతులు వాడేటువంటి రసాయన ఎరువులు, ప్లాస్టిక్ రెవల్యూషన్ ఇలా ఎన్నో కారణాలతో ఈ రోజు పర్యావరణం. సమతూల్యతను కోల్పోయింది. ఐక్యరాజ్య సమితి 1972 సంవత్సరంలో ఈ పర్యావరణ దినోత్సవం జరుపాలని నిర్ణయించింది. మొదటి పర్యావరణ దినోత్సవం 1973 జూన్ 5న ఒకే ఒక్క భూమి అని థీమ్‌తో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. 2024 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సౌది అరేబియా దేశం నిర్వహిస్తుంది. దీనియొక్క ఉద్దేశం.

**-మనభూమి మన భవిష్యత్....**

వేగవంతమైన భూమి పునరుద్దరణ కరువును తట్టుకునే శక్తి ఎడారి కరుణపురోగతి అంశాలపైనే చర్చించడం. అభివృద్ధి భూవినాషనానికి కారణం. అభివృద్ధి పేరుతో అడవులు నరికివేయడం. విచ్చలవిడిగా ఫ్యాక్టరీలు నిర్మించడం అందులోనుండి వ్యర్థ పదార్థాల ద్వారా భూ కాలుష్యం, వాయుకాలుష్యం జరిగి విపరీతమైనటువంటి వాతావరణ అసముతుల్యాత ఏర్పడుతుంది. గ్రీన్ హౌస్ గ్యాస్‌ల ప్రభావం వల్ల భూ వాతావరణం వేడెక్కి మంచు ఖండాలు కరిగి సముద్ర మట్టం నిత్యం పెరుగుతూనే ఉంది. దీని వల్ల ఎన్నో జీవరాషులకు అనువైనటువంటి ఈ భూమి కాస్తా ఈ నీటిలో మునిగి పోతుంది. అదేవిధంగా ప్లాస్టిక్ ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న ఒక పెద్ద సమస్య ప్లాస్టిక్ వాడకుండా ఒక సామాన్య మానవుడు రోజు గడవదంటే అతిశయోక్తి కాదు. ప్లాస్టిక్ వాడకం రోజు రోజుకు విపరీతంగా




పెరిగిపోతుంది. దీని వల్ల వాతావరణంలో అనుకోని మార్పులు సంబవిస్తున్నాయి. ఇకముందు మనం ఊహించలేనటువంటి మార్పులు సంబవించే ప్రమాదం ఉంది. ఈ ప్లాస్టిక్ వాడకం వల్ల ఇప్పటికే పలు దేశాలు ప్లాస్టిక్‌న పూర్తి స్థాయిలో నిషేదం చేసినప్పటికి ఇంకా ప్లాస్టిక్‌ను అన్ని దేశాలు నిర్మూలించలేకపోతున్నాయి. అదేవిధంగా వ్యవసాయానికి పనికిరాని భూమి ఎడారిగా మారిపోతుంది. అడవులతో పచ్చగా ఉండాల్సిన భూమి ఈ రోజు ఎడారులతో చెట్లు చేమా లేకుండా నిరుపయోగంగా మారిపోతుంది. అదేవిధంగా ప్రపంచంలో కొన్ని జీవజాతులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి. మనిషి వాడేటువంటి రసాయనాలు, ఫ్యాక్టరీలో వచ్చేటువంటి వ్యర్థ పదార్థాల వల్ల కొన్ని అరుదైన జీవజాతులు అంతరించిపోతూనే ఉన్నాయి. ఇప్పటికే అంతరించిపోయిన జీవజాతులు కొన్ని మిలియన్ సంఖ్యలో ఉన్నాయంటే అతిషయోక్తి కాదు. వీటికి కారణం పర్యావరణంలో జరుగుతున్నటువంటి మార్పు ఇది మానవుని తప్పిదం వల్లే జరుగుతుంది. ఈ భూమిని కాపడటం ఏ ఒక్క ప్రభుత్వ రంగ సంస్థలో లేకపోతే ఎన్‌జీవోలదో లేకపోతే ఏదో కొద్ది మంది వ్యక్తులతో కాదు. ప్రతి పౌరుడు భూ గ్రహంపైన ఉన్నటువంటి ప్రతి పౌరుడు భూమిని కాపాడటానికి తనవంతు కర్తవ్యాన్ని తాను నిర్వహించాలి. కాలుష్య నిరంతర కరువులు కూడా తట్టుకునేటువంటి విధంగా పంటల్లో రూపొందించడం వ్యవసాయ భూములను పునరుద్దరించడం అదేవిధంగా సేంద్రీయ వ్యవసాయానికి తగిన మార్గదర్శకాలు రూపొందించడం ఫ్యాక్టరీ నుండి వచ్చేటువంటి వ్యర్థ పదార్థాల నియంత్రణ అదేవిధంగా జనాభ నియంత్రణ ఇందులో భాగంగానే ఉంది.

**-పర్యావరణ పరిరక్షణలో భారతదేశం....**

భారతదేశం అతి పురాతన కాలం నుండే పర్యావరణ పరిరక్షణ ఒక ద్యేయంగా ఉండేది. అందుకే భారతదేశంలో ప్రతి సంస్కృతి, సాంప్రదాయం పర్యావరణ పరిరక్షణగానే ఉంటుంది. భారతదేశమే ప్రపంచ దేశాలకు ఆదర్శం. రాజుల కాలం నుంచి పర్యావరణాన్ని పరిరక్షించడం అనేది విధిగా నిర్వహిస్తుండేవారు. వేధ కాలం నుండి కూడా భారతీయులు పర్యావరణాన్ని దేవుడిగా భావిస్తూ భూతల్లిని, గాలిని పశుపక్షాదులను కూడా దేవుళ్ళుగా భావిస్తూ పూజిస్తూ ఉండేటువంటి ఆచారాన్ని



కొనసాగించేవారు. అందుకే పురాతన కాలంలో భారతదేశమే ప్రపంచ దేశాలకు దిక్సూచిగా ఉండేది. కాని రాను, రాను పాశవిక సంస్కృతి భారతీయులు చొరబడి పర్యావరణానికి విఘూతాన్ని కలిగిస్తుంది. అందుకే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పాటించి ఈ భూమిని మరికొన్ని సంవత్సరాలు బ్రతికేలాగా చేద్దామన్నారు. ప్రతి దేశం ప్రతి పౌరుడు త్రీ ఆర్ సూత్రాన్ని అనుసరించాలంటే వాడకాన్ని తగ్గించడం మళ్ళీ, మళ్ళీ ఉపయోగించడం




## ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ధ్రువీకరణ పత్రం అందజేసిన ఎన్నికల అధికారులు

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ కడియం కావ్యకి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎన్నికల అధికారులు ఫామ్ 22 ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న పోలీస్ డిపార్ట్మెంట్‌కు చెందిన తండ్రికొడుకులు

*ప్రభాతవార్త-సుబేదారి:*

మంగళవారం రోజు ఏనుమాముల మార్కెట్లో జరిగిన పార్లమెంట్ ఎలక్షన్ కౌంటింగ్ విధుల్లో భాగంగా హనుమకొండ వికాస్‌నగర్ చెందిన సీనియర్



బాల్ బ్యా ట్మెంటన్ క్రీడాకారుడు హెడ్ కానిస్టేబుల్ అయిన ఎలిమినేటి ముత్తయ్య అదే డిపార్ట్మెంట్‌కు చెందిన ఆయన కుమారుడు ప్రవీణ్ ఇద్దరు తండ్రి కొడుకులు పోలీసులుగా విధులు నిర్వహించారు. కుమారుడు ప్రవీణ్ మాట్లాడుతూ ఇలాంటి సమయం చాలా అరుదుగా వస్తాయని ఈ పరిణామం ఎంతో ఆనందాన్ని కలిగించాయని తండ్రి కొడుకులు సంతోషం వ్యక్తం చేశారు.

## నార్మల్ డెలివరిలపై అవగాహన కల్పించాలి

### డిఎంహెచ్‌వో కళావతిబాయి

*చిన్నగూడూరు, జూన్4, ప్రభాతవార్త*

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నార్మల్ డెలివరీలపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. మంగళవారం మండలంలోని ఉగ్గంపల్లి పిహెచ్‌సిని సందర్శించి తనిఖి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైద్యులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ వైద్యంపై వారికి నమ్మకం కలిగేలా చికిత్స అందించాలన్నారు. ఇంజక్షన్ చాయా ఓరల్ పిల్స్ ఐయుసిడిపై అవగాహన కల్పించారు. సిజేరియన్ ఆపరేషన్ అయిన పిల్లలు ఆరోగ్యంగా ఉండరని వారికి తెలివితేటలు తక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. నార్మల్ డెలివరిలు ఎక్కువశాతం అయ్యేలా చూడాలని సిస్టర్, ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉగ్గంపల్లి వైద్యాధికారి ప్రవీణ్, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో కావేటి మంగమ్మ, హెచ్.వి రాధాకుమారి, స్టాఫ్ నర్సు మాధవి, ఎం.ఎల్‌హెచ్‌పి సుమలత, తార, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఘన విజయంతో పార్టీ నాయకుల సంబరాలు

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్ గెలుపు సందర్భంగా మంగళవారం ఇటుకాలపల్లి గ్రామ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దూపటి మల్లయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు కట్ల సుధాకర్, సొసైటి వైస్ చైర్మన్ మేర్గు శ్రీనివాస్, మండల యూత్ ఉపాధ్యక్షులు భూక్య శివ, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మెడబోయిన కనకయ్య, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు స్వామి, వేముల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల కుమార్, రజిని, ఉల్లంగుల సాంబయ్య, శానబోయిన చేరాలు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొడిగె క్రాంతికుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మండల రితీష్, నాయకులు వారిపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో....

పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో బలరాం నాయక్ గెలుపొందిన సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా పెండ్యాల హరిప్రసాద్, అధ్యక్షులు బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయస్వామి గుడి చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, యువజన నాయకులు పోలిశెట్టి భాను ప్రకాష్, రామారపు రాము, ముద్రబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో....

మహబూబాబాద్ ఎంపిగా పోరిక బలరామ్‌నాయక్ గెలుపొందిన సందర్భంగా మండలంలోని గిర్నిబావిలో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చెన్నారి కిరణ్‌రెడ్డి, మట్ట రాజు, కొలగాని రవి, మాదాసి సాంబయ్య, కొలిపాక బిక్షపతి, శంకేషి రమేష్, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, దంజ్యానాయక్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో.....

మహబూబాబాద్ ఎంపిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంపకం చేపట్టడంతో పాటు నృత్యాలు, చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఘన విజయంతో అంబరాన్ని అంటిన పార్టీ శ్రేణుల సంబరాలు

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త



జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఘన విజయంతో నర్సంపేటలో అంబరాన్ని అంటిన పార్టీ శ్రేణుల సంబరాలు చేసుకున్నారు. జన సైనికులతో కలిసి నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో ప్రజలకు స్వీట్లను పంపిణీ చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్, ఆనందోత్సాహంతో పార్టీ శ్రేణులు రంగులు పూసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పవన్ కళ్యాణ్ గెలుపు రాజకీయ చరిత్రలో ఒక మైలురాయి, జనసేన 21/21 సీట్లు సాధించడం గొప్ప విషయం, రేపు తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతంకు గొప్ప నాంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి గెలుపు సునామి ప్రజల్లో వచ్చిన గొప్ప మార్పుకు సంకేతమని అన్నారు. ఈ వేడుకలలో నర్సంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు వంగ మధు, ఓర్సు రాజేందర్, బొబ్బ పృథ్వీరాజ్, రొడ్డ శ్రీకాంత్, షేక్ హుస్సేన్, మిలాన్, గంగుల రంజిత్, డేవిడ్, నాగరాజు, పోషాల కార్తీక్, రాపోలు సురేష్, శ్యాం నవజీవన్ పాల్గొన్నారు.

## నేటి నుండి పర్యావరణ దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త

మండలంలో నేటి నుండి వారం రోజుల పాటు పర్యావరణ వేడుకలు నిర్వహించనున్నట్లు ఎంపిడివో గోవిందరావు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 5 నుండి 12 వరకు గ్రామ పంచాయతీలో క్లీన్ అండ్ గ్రీన్ రోజు వారి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా 5న ఎంపిడివో కార్యాలయం వద్ద మానవహారం, ప్రతిజ్ఞ, అమృత్‌సరోవర్, కార్యక్రమం పర్యవేక్షణ అలాగే 6న ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఉచిత ప్రచారం, 7న మొక్కలు నాటడం కోసం గుంతలు తీయడం, 8న నాడపు కంపోస్టు గుంతలు రైతులకు అవగాహన, 9న గ్రామీణ పారిశుధ్య కార్యక్రమాలు, రోడ్లను శుభ్రం చేయడం, 10న చెరువు కట్టలపై గుంతలు తీసి మొక్కలు నాటడం, 11న పాఠశాలలు, కార్యాలయాల వద్ద శుభ్రపరుచుట, చివరి రోజు 12న పచ్చదనం పరిశుభ్రతపై, మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు. ఇందుకు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## గిర్నిబావిలో బిజెపి నాయకుల సంబరాలు

దుగ్గొండి, జూన్ 4, ప్రభాతవార్త



నరేంద్రమోడి మూడో సారి ప్రధానిగా గెలుపొందిన సందర్భంగా మండలంలోని గిర్నిబావిలో మంగళవారం బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అనంతరం టాపాకాయలు పేల్చి స్వీట్లను పంపిణీ చేశారు. అన్న లింగన్న, బూసాని రమేష్, అమ్మ తరుణ్, పెంచాల నరేష్, వేమునూరి శ్రావణ్, కందకట్ల శ్రీనివాస్, ఈద సందీప్, కొట్టూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపుతో పార్టీ కార్యకర్తల సంబరాలు

ఖానాపురం, జూన్ 4, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించగా ఆ పార్టీ కార్యకర్తలు మండల కేంద్రంలో బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వరంగల్ జిల్లా నాయకులు సూర్య ప్రకాష్, సురేష్, సుబ్బారావు, రాముతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల విజయోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు మంగళవారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి అధిక మెజార్టీ సాధించి మూడోసారి నరేంద్రమోడి ప్రధానిగా అవుతున్న సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో సైతం అధికార కాంగ్రెస్ పార్టీకి సమానంగా బిజెపి ఎంపి సీట్లు సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ మేరకు ఆ పార్టీ మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్, సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, హంస రామకృష్ణల ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రధానమోదికి అనుకూలంగా వారు నినాదాలు ఇచ్చారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ ఎన్నికల విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని ఇందుకు తాము కృతజ్ఞ తలు తెలుపుతున్నామన్నారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజు, విజయ్, శ్రీనివాస్, రమేష్, రాజు, సదర్‌లాల్ పాల్గొన్నారు.

## టిడిపి గెలుపు పట్ల హర్షం

పరకాల, జూన్ 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడం పట్ల పరకాల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విజయంతో నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు నాయుడుకి పరకాల టిడిపి తరుపున పరకాల టిడిపి బాధ్యులు కందుకూరి నరేష్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రజలు అరాచక పాలనకు అంతం పలుకుతూ, అభివృద్ధి పట్ల స్వేచ్ఛ పట్ల తమ ఆకాంక్షను తెలుపుతూ ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీకి అపూర్వమైన విజయాన్ని అందించినందుకు ఆంధ్ర ప్రజలకు అభినందనలు తెలిపారు. నేడు జాతీయ స్థాయిలో ఎన్నికల ఫలితాలను చూస్తే తెలుగుదేశం పార్టీ జాతీయ స్థాయిలో మళ్లీ చక్రం తిప్పబోతున్నదని, తెలుగుజాతికి మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని అన్నారు. ఇప్పటికైనా అరాచకాన్ని అహంకారాన్ని అధికార శాశ్వతం అని నమ్మే రాజకీయ నాయకులు ఆ పంథాను వీడి ప్రజాస్వామ్యం విలువలు ప్రజల యొక్క మద్దతు అనేదే శాశ్వతం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. ఆంధ్రాలో తెలుగుదేశం విజయం తెలంగాణలో ఉంటుందన్నారు. తెలంగాణలో సైతం తెలుగుదేశం మళ్లీ పుంజుకుంటుందని, తెలంగాణ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. అభివృద్ధి తప్ప ఏది శాశ్వతం కాదని, భవిష్యత్‌కి అభివృద్ధి ఒక్కటే మార్గం అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి కేదాసి స్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి నల్ల రవి, అధ్యక్షుడు తాటి సాంబశివరావు, సాంబరెడ్డి, ఎలుక సమ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి

చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో మంగళవారం నెలకొంది. గ్రామంలోని మంద రమేష్ అనే రైతుకు చెందిన పాడిగేదె రోజు మాదిరిగానే మేత కోసం పంట పొలాల వద్దకు తీసుకెళ్లారన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు సమీపంలోని 11 కేవి విద్యుత్ తీగ తగిలాయన్నారు. దీంతో పాడిగేదె అక్కడికక్కడే మృతిచెందిందన్నారు. సుమారు దీని విలువ రూపాయలు 80వేలు ఉంటుందన్నారు. గేదె మృతిపట్ల రమేష్ కుటుంబ సభ్యులు ఎంతో విచారం వ్యక్తం చేశారు. కాగా విద్యుత్ అధికారుల తప్పిదం మూలంగానే ఈ ప్రమాదం జరిగిందని వారన్నారు. అనంతరం విషయం తెలుసుకున్న పశువైద్యాధికారి మాంజీలాల్‌తో పాటు విద్యుత్ ఏఈ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు.

## బలరామ్‌నాయక్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త



లోక్‌సభ ఎన్నికల్లో ఎంపిగా బలరామ్‌నాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో మండల కేంద్రం చెన్నారావుపేటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబు రాలు జరుపుకున్నారు. కనీవిని ఎరుగని రీతిలో మెజార్టీ రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. చెన్నారావుపేట మండలం నుండి గత అసెంబ్లీ ఎన్నికల మెజార్టీ కంటే రెట్టింపు మెజార్టీ రావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు ఎన్నికల్లో సహకరించిన వారందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో బాణసంచాపేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, తప్పెట రమేష్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సయ్య గౌడ్, బండి హరీష్, కుండె కుమారస్వామి, బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య, లక్క రాజు, వెంకటేశ్వర్లు, ఈర్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అఖండ విజయానికి చేయూతనిచ్చిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

### డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : గత ఎన్నికల్లో దొంగ ఓట్లతో ప్రజలను మభ్య పెట్టి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసినటువంటి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈరోజు ప్రజాస్వామ్యమే పద్ధతిగా జరిగినటువంటి ఎన్నికల్లో ప్రజలు వాస్తవాలు తెలుసుకొని దేశానికి రాహుల్‌గాంధీ రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి కావాలనే ధృఢ సంకల్పంతో అడుగడుగు నా నియోజకవర్గం ప్రజలు స్వాగతం పలుకుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్‌పార్టీకి జీవంపోసి మద్దతు తెలిపిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత శ్రేయస్సు కోసం ఈ ప్రాంత అభివృద్ధికోసం తన ప్రాణం ఉన్నంతవరకు మీసేవలో ఉంటూ మీ రుణం తీర్చుకుంటానని, భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉండి మీ ఆశీస్సులతో ముందుకు సాగుతానని ప్రతాప్‌రెడినడ తెలిపారు. నియోజకవర్గంలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, భవిష్యత్‌లో వారి ప్రావీణ్యత వారి పరిధిలోబట్టి స్థానం, గౌరవాలు దక్కుతాయని, కార్యకర్తలు అందరికి కూడా ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో కాంగ్రెస్‌పార్టీ స్థానిక సంస్థలు కూడా అఖండ మెజార్టీ సాధించి జనగామను మరో కాంగ్రెస్‌పార్టీ అడ్డాగా తెలంగాణలోని అగ్రభాగాన ఉండేవిధంగా మీకు ప్రతీ కష్టసుఖాల్లో వెన్నంటి ఉంటానని ఈసందర్భంగా హామీ ఇస్తు అందరికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియచేశారు.





## టీడీపీ శ్రేణుల సంబరాలు

రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన సందర్భంగా రఘునాథపల్లి మండల బస్టాండ్ వరణలో మండలపార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో మంగళవారం బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, రాష్ట్రనాయకులు ఉమ్మగోని నర్సయ్య, ఎడ్ల మల్లేశం, ఎండి.జహంగీర్, బస్సాట్, తానాజీ, జిల్లానాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కొమరం జి, నాకిర్త సత్తయ్య, మాల మల్లేశం, పిన్నింటి మల్లారెడ్డి, శాతల రవి, నకీర్త స్వామి, పన్నాల శ్రీనివాస్, పన్నాల వెంకటరమణ, నకీర్త వెంకటేశ్, పిన్నింటి నర్సయ్య, బిర్రు బాబు, పార్టీ అభిమానులు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నూతన విభాగాధిపతులతో రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 4 ప్రభాతవార్త : కేయూ పలు విభాగాలకు నూతన అధిపతులను నియమిస్తూ ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరిలో సోషియాలజీ విభాగ అధిపతిగా ఆచార్య టి.శ్రీనివాస్, ఫిజిక్స్ విభాగ అధిపతిగా డాక్టర్ జి.మంజుల, గణితశాస్త్ర విభాగ అధిపతిగా డాక్టర్ ఆర్.భార్గవిశర్మ, బోటని విభాగ అధిపతిగా డాక్టర్ ఎం.లలిత కుమారి, జియాలజి విభాగ అధిపతిగా ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి ఉన్నారు. ఆచార్య టి.శ్రీనివాస్ ప్రస్తుత విభాగ అధిపతి డాక్టర్ కె.అయిలయ్య నుంచి సోషియాలజీ విభాగ అధిపతి బాధ్యతలు స్వీకరిస్తారు. ఆచార్య టి.శ్రీనివాస్ ప్రస్తుత విభాగ అధిపతి డాక్టర్ కె.అయిలయ్య నుంచి సోషియాలజీ విభాగ అధిపతిగా బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ మంజుల ప్రస్తుత విభాగ అధిపతి ఆచార్య సిజె.శ్రీలత నుంచి ఫిజిక్స్ విభాగ అధిపతి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ ఆర్.భార్గవి శర్మ ప్రస్తుత విభాగ అధిపతి ఆచార్య పి.మల్లారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ ఎం.లలిత కుమారి ప్రస్తుత విభాగ అధిపతి డాక్టర్ జి.లక్ష్మారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి జియాలజి విభాగ అధిపతిగా కొనసాగుతారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వీరిని అభినందించారు.

## ట్రాక్టర్ బోల్తాపడి మహిళ మృతి



రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త : ట్రాక్టర్ బోల్తాపడి మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని అంగ్రతండాలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన భూక్య గణేష్-మంగమ్మ(40) దంపతులకు గ్రామశివారులోని గుట్టసమీపంలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిలోకి వెళ్లడానికి దాయాదులతోపాటు గణేష్ వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లడానికి పొత్తుల దారి ఉందని, ఇదే క్రమంలో గ్రామానికి చెందిన మాలోతు శీనాద్రి, ధరావత్ బిల్యా ట్రాక్టర్ సహాయంతో పొత్తుల రోడ్డుకు మట్టిని పోస్తున్నారు. ఈ క్రమంలో మంగమ్మ అక్కడికి వెళ్లి ఇక్కడ ఎందుకు మట్టిపోస్తున్నారని అడ్డుపడిందని, మట్టిపోస్తున్న బిల్యాకుమారుడు రవీందర్, శీనాద్రి, మాలోతు కాశీ ముగ్గురు కలిసి మంగమ్మతో గొడవపడి నెట్టివేశారని, దీంతో మంగమ్మ కిందపడడంతో ట్రాక్టర్‌లో ఉన్న మట్టిని కిందకు పోయమని బిల్యా తనకుమారుడైన రవీందర్‌కు తెలుపగా వెంటనే మట్టిని కిందకు పోసేందుకు ట్రాక్టర్ జాకీని లేపగా మట్టి కిందపడడంతోపాటు ట్రాక్టర్ ట్రాలీకూడా బోల్తాపడి మంగమ్మ మీద పడడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలుకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## ఆచార్య గుజ్జుల రాజయ్యకు నివాళులు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 4 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్శిటీ అర్థశాస్త్రపు విభాగపు విశ్రాంత ఆచార్యులు ఆచార్య గుజ్జుల రాజయ్య సోమవారం మధ్యాహ్నం మృతిచెందారు. మంగళవారం రోజున అర్థశాస్త్ర విభాగపు అధిపతి ఆచార్య సురేష్‌లాల్ ఆధ్వర్యంలో రాజయ్య ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రొ.రాజయ్య అర్థశాస్త్రపు విభాగపు అధిపతిగా, పాఠ్యప్రణాళిక అధ్యక్షుడిగా అభివృద్ధి అధికారిగా, యుఈపజీసీ ప్రిన్సిపాల్‌గా గతంలో పనిచేశారని క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌లాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్రపు విభాగపు అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ రాజేష్, డాక్టర్ రమేష్, బోధనేతర సిబ్బంది కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## కాంగ్రెస్ అభ్యర్థి చామల గెలుపుపట్ల సంబరాలు



జనగామ టౌన్, జూన్ 4 ప్రభాతవార్త : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంపట్ల జనగామ జిల్లాకేంద్రంలోని చౌరాస్తాలో కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌నాయకులు మంగళవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రెండులక్షలకు పైగా మెజార్టీతో ఘనవిజయం సాధించడంపట్ల జనగామ చౌరాస్తాలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కమలం వికసించడంతో భాజపా సంబరాలు



రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో గతంలో కన్నా రెట్టింపు ఎంపీ సీట్లు సాధించినందుకు గాను ఓట్లశాతం గణనీయంగా పెరిగినందుకు గాను బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలకేంద్రంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన మంగళవారం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, కల్పగూరి ప్రభాకర్, మంద వెంకటేశం, మర్కాల వెంకట్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు దైతల రంజిత్, సల్ల వాసుదేవరెడ్డి, గాదె ఉపేందర్, ధ్యావర రాజు, బొల్ల రాజ్‌కుమార్, అఖిల్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు టీఎస్ ఐసెట్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 4 ప్రభాతవార్త : ఈనెల 5, 6తేదీలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాల్లో జరుగు టీజీ ఐసెట్ 2024కు మొత్తం రెండు తెలుగు రాష్ట్రాల్లో 86,514మంది అభ్యర్థులు పరీక్షకు నమోదు చేసుకున్నట్లు ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్, నర్సంపేట రీజియన్‌లో మొత్తం 8పరీక్షా కేంద్రాల్లో మూడు సెషన్‌లలో 4,659మంది పరీక్ష రాస్తారని ఆయన తెలిపారు. నర్సంపేట జయముఖి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్, బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ ఉన్నట్లు అదేవిధంగా వరంగల్, హన్మకొండలో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, హన్మకొండ వశిష్ట టెక్నాలజీస్, వరంగల్, తాళ్ల పద్మావతి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, కాజీపేట, వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, బొల్లికుంట, మామునూరు, వరంగల్, చైతన్య డీమ్డ్ టుబి యూనివర్సిటీ, కిషన్‌పురా, హనమకొండ, నోబెల్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ చింతగట్టు హసన్‌పర్తి ఉన్నాయని తెలిపారు.

# మహబూబాబాద్‌లో కాంగ్రెస్ ఘనవిజయం

**మొదటి పేజి తరువాయి :**

మీదుగా మథర్‌థెరిస్సా సెంటర్ నుండి అండర్ బ్రిడ్జి నుండి నెహ్రూసెంటర్ మీదుగా తహశీల్దారు కార్యాలయం నుండి మూడుకోట్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి తన నివాసం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి టపాసులు పెల్చి మితాయిలు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. అదేవిధంగా భద్రాచలం ఎమ్మెల్యే తేళ్ల వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలు కౌంటింగ్ సెంటర్‌ను సందర్శించి బలరాంనాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం 22రౌండ్లలో కౌంటింగ్ జరుగగా ప్రతి రౌండ్‌లో స్పష్టమైన మెజార్టీ కనబరిచారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ భారి మెజార్టీని అందుకుంది. ఈ కౌంటింగ్‌లో బలరాంనాయక్‌కు 6,12,774ఓట్లు రాగా



బిఆర్ఎస్ అభ్యర్థికి 2,63,609ఓట్లు, బిజెపి అభ్యర్థికి 1,10,444ఓట్లు, నోటాకు 6511 ఓట్లు వచ్చాయి. కాగా బలరాంనాయక్ 3,49,165ఓట్ల భారీ మెజార్టిని నమోదు చేసుకున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మహబూబాబాద్ పార్లమెంట్ నుండి మూడవ ఎంపి అభ్యర్థిగా



బలరాంనాయక్ ఎన్నికైయ్యారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన రెండు



లోక్‌సభ ఎన్నికల్లో రాని మెజార్టీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలు భారీ మెజార్టీని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన విజయానికి కృషిచేసిన ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఆయా జిల్లాల డిసిసి అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే లోక్‌సభ ఎన్నికల్లో పునరావృతం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటరి పరిధిలో అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయంతో పార్లమెంటరి పరిధిలోని అన్ని గ్రామాల్లో విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు.

# ఓరుగల్లు హస్తగతం

**మొదటి పేజి తరువాయి :**

కడియం శ్రీహరి తన కూతురు కావ్యతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడం కావ్యకు అదిష్టానం టిక్కెట్ కేటాయించడం జరిగింది. ఓరుగల్లు కాంగ్రెస్ నేతలు ఊహించని విధంగా కడియం కావ్య భారీ మెజార్టీతో గెలువడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజం వెల్లివిరిసింది. మంగళవారం ఓట్ల లెక్కింపు అనంతరం వరంగల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా





కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా విజయపత్రాన్ని అందుకున్న కావ్య ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం నుండి కాశిబుగ్గ, వరంగల్ నగరం మీదుగా హన్మకొండలో భారీ వాహనాల కాన్వాయితో ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపిగా గెలిచిన కడియం కావ్యతో మంత్రి కొండా సురేఖ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి, వర్దన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల





వెంకట్రామ్‌రెడ్డి, ఓరుగల్లు జిల్లా కాంగ్రెస్ నేతలు, నగర కాంగ్రెస్ నాయకులు ఎంపి కడియం కావ్య వెంట ఉన్నారు.

**-ఓరుగల్లులో అంబరాన్ని అంటిన సంబరాలు....**

కడియం కావ్య గెలుపుతో ఓరు గల్లు పార్లమెంట్ నియోజకవర్గ పరిధి





లోని 7 నియోజకవర్గాల్లోని మండల కేంద్రాల్లో గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బానాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.



## ములుగుకు ఈవిఎంల తరలింపు

ములుగు, ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలు జరిగి, కౌంటింగ్ పూర్తయి నందున అధికారులు తిరిగి ఈవిఎంలను వాహానాల్లో ములుగు జిల్లా కేంద్రానికి తరలించారు. ఇట్టి ఈవీఎంలను ములుగు జిల్లా కలెక్టరేట్ లోని ఈవిఎం గోదాములో భద్రపరుచనున్నారు.

## కురవిలో మంత్రి పొంగులేటి పూజలు

కురవి, ప్రభాతవార్త



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సమేతంగా మంగళవారం భద్రకాళి సమేత వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్, డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## వెబ్‌కాస్టింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఉమ్మడి వరంగల్ జిల్లాకేంద్రంలోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను, వెబ్‌కాస్టింగ్‌ను జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పరిశీలించారు. మంగళవారం జరుగుతున్న కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా వరంగల్-15(ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న 099-స్టేషన్‌ఘన్‌పూర్, 100-పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ కేంద్రాలను, వెబ్‌కాస్టింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మమన్ యాదవ్

ములుగు, జూన్ 4, ప్రభాతవార్త :

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడుదుల మమన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజు వసూలు చేస్తూ పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న కార్పోరేట్ ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఆయన తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. ధనార్జనే ధ్యేయంగా అడ్మిషన్ల స్పెషల్ ఫీజులు, బస్ ఫీజులు, యూనిఫాం, పుస్తకాలు ఫీజులని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తు అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని మండి పడ్డారు.



పేద ప్రజలను ప్రైవేటు పాఠశాలలు దోపిడి చేస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు వదిలేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. అధికారులు తక్షణమే చొరవ తీసుకొని ప్రైవేటు పాఠశాలలపై పకడ్బందీగా చర్యలు తీసుకొని దోపిడిని అరి కట్టాలని మమన్ యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు

కాటారం, జూన్ 4, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడం పట్ల కాటారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..రాష్ట్రంలోని పలు ఎంపీ సీట్ల విషయంలో అనేక మంది ప్రగాల్భాలు పలికిన చివరికి ప్రజలు ప్రజా తీర్పును ఇచ్చారని అన్నారు. మంచి మెజార్టీతో పెద్దపల్లి ఎంపిగా గడ్డం వంశీకృష్ణను ఆశీర్వదించారని అన్నారు. ఇందులో భాగంగా కాటారం ప్రధాన కూడలిలో భారీ బాణాసంచా పేల్చి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, చీమల వెంకటస్వామి, తెప్పెల దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, జాడీ మహేశ్వరి-రమేష్, కుంభం స్వప్న-రమేష్ రెడ్డి, ఎలుబాక సుజాత, చీమల రాజు, కొట్టె శ్రీహరి, భూపెల్లి రాజు, కుమ్మరి అశోక్, పూసాల శశీ, మేడిపల్లి కిరణ్, మంత్రి నరేష్, మంత్రి ప్రభాకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన సైనికుల సంబరాలు

కాటారం, జూన్ 4, ప్రభాతవార్త



ఏపి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా టపాసులు పేల్చి, కేక్ కట్ చేయడంతో పాటు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిఠాపురం నియోజకవర్గం నుండి జనసేన అధినేత, తమ అభిమాన నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ అఖండ మెజార్టీతో గెలుపొందడంతో పవన్ కళ్యాణ్ అభిమాన సేవా సంఘం తరపున సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. పవన్ కళ్యాణ్ గెలుపుతో వారి ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. కార్యక్రమంలో జనసేన, పవన్ కళ్యాణ్ అభిమాన నాయకులు కుమ్మరి వెంకటేష్, జాడీ రాజేష్, కాసగాని శషీ కుమార్, కుమ్మరి రజనీకాంత్, జక్కు రాజేష్, కాల్వ రాజశేఖర్, పోలోజు అవినాష్, గట్టు హరి కృష్ణ, అందే భాస్కరా చారి, వంగల దేవేంద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కూటమి జయంపై హర్షం

చిట్యాల, జూన్ 4, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలె టిడిపికి, బిజేపి, జనసేన కూటమి అభ్యర్థులు విజయం సాధిండంపై టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండలకేంద్రంలో టిడిపి జిల్లా నాయకులు కోడేల భద్రయ్య మాట్లాడుతూ..ఏపీలో ఐదు సంవత్సరాల పానలో ముఖ్యమంత్రి జగన్ నిరంకుశ, అరాచక, దోపిడి రివర్స్ పాలనకు ప్రజలు చరమగీతం పాడి వైసీపి పార్టీని ఈడ్చి కొట్టారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు కూటమీ పార్టీలను ఆదరించి సుపరిపాలన కోసం అఖండ మెజారీటీతో గెలిపించారని అన్నారు. ప్రజలు, ఉద్యోగుల ఆశీర్వాదంతో నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దూడపాక సాంభయ్య, కొత్తూరి జయపాల్, సుబ్బారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో చోరి

మరిపెడ,జూన్4,ప్రభాతవార్త



మండలంలోని వీరారం గ్రామంలో ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చొరికి పాల్పడ్డారు. ఆలయ తాళాలు పగులగొట్టి ఉండిలో ఉన్న సుమారు రూ.50వేలను దొంగలించినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## లక్ష్మినారాయణ సేవలు చిరస్మరణీయం

కురవి,జూన్4,ప్రభాతవార్త



సిపిఐ మాజీ గార్ల మండల కార్యదర్శి కామ్రేడ్ ఎల్లంకి లక్ష్మినారాయణ సేవలు చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం లక్ష్మినారాయణ నాల్గొవ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ఉద్యమంలో ఎల్లంకి లక్ష్మినారాయణ పాత్ర మరువలేనిదన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. రాంపురం పాకాల ఏటిపై నిర్మాణం చేయాలని ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సింగు రమేష్, దార్ల నాగేష్, సుధాకర్‌రెడ్డి, లాలు, సరిత, ఉపేందర్‌రెడ్డి, వెంకటనర్సమ్మ, జనార్ధన్, వీరభద్రం, నాగరాజు, పుల్లయ్య, సైదులు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మృతిచెందిన గేదెలు

కురవి,జూన్4,ప్రభాతవార్త



కురవి మేజర్ గ్రామపంచాయతీలో విద్యుత్‌షాక్ తగిలి ఒక ఆవుతో పాటు ఆరు గేదెలు మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం సోమవారం రాత్రి గాలివానకు విద్యుత్ తీగెలు తెగిపడ్డాయి. మేతకు వెళ్లిన గేదెలకు ప్రమాధవశాత్తు తీగెలు తగులడంతో ఆరు గేదెలు అక్కడికక్కడే మృతిచెందాయి. వాటితో పాటు ఒక ఆవు కూడా విద్యుత్ ఘాతానికి బలైంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే గేదెలు మృతిచెందాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల వీది దీపాలు వెలుగకపోవడంతో ఒ మహిళ పాముకాటుకు గురైందని వర్షాలు పడడంతో పాములు, తేళ్లు రోడ్లపైకి వస్తున్నాయని దీంతో ఎప్పుడు ఎం జరుగుతోందోనని భయాందోళనతో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి వీది లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పిడుగుపాటుతో రైతు మృతి

### -దు:ఖ సాగరంలో కుటుంబ సభ్యులు

మల్హార్‌రావు, జూన్ 4, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన నేరేడు కొమ్ము మలహల్ రావు(52) అనే రైతు మంగళవారం సాయంత్రం పశువుల గడ్డి కోసం బయటికి వెళ్లగా అదే సమయంలో కురిసిన అకాల వర్షంతో పాటు పిడుగులు పడడంతో రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు. ఆకస్మాత్తుగా జరిగిన సంఘటనతో కుటుంబ సభ్యులు గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అందరితో కలివిడిగా ఉండే మలహలరావు మృతితో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.




కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

భూపాలపల్లి రూరల్, జూన్ 4, ప్రభాతవార్త



కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పల రాజేందర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు స్పష్టం చేశారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిగా కేసారపు నరేష్

### -నియామక పత్రాన్ని అందజేసిన మందకృష్ణ మాదిగా

మల్హార్‌రావు, జూన్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కేసారం నరేష్ కు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ నియామక పత్రాన్ని కేసారపు నరేష్ మాదిగ కు సోమవారం హనుమకొండ లో జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేసారం నరేష్ మాదిగ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తన నియామకానికి సహకరించిన మందకృష్ణ మాదిగ, గోవింద నరేష్ మాదిగ మరియు ఇతర పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## చిట్యాలలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

చిట్యాల, జూన్ 4, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నిక ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపొందడంతో మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మహిళ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కొక్కుల సదానందం, గంగాధరి రవీందర్, గుమ్మడి సత్యనారాయణ, చిలుముల రాజమౌళి, బుర్ర మల్లేష్ గౌడ్, ఆకుల ఆదిరెడ్డి, ఆకుల రవీందర్, సర్వ శరత్, ఉయ్యాల రమేష్, యూత్ టౌన్ అధ్యక్షుడు అల్లం రాజు, ఈగ కోటేశ్వర్, కొత్తూరు రాజిరెడ్డి, నాజర్, గుర్రం నరసయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పార్టీ విజయోత్సవ సంబురాలు



నెల్లికుదురు, జూన్ 4, ప్రభాతవార్త

మహాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ బారీ మెజారిటీ పోస్టల్ బ్యాలేట్ ఓట్లతో కలిపి 3లక్షల49వేల 165 ఓట్ల బారీ మెజారిటీతో గెలిపించిన వివిద నియోజకవర్గాల ప్రజలతోపాటు మండల ప్రజలకు పలువురు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. గెలుపుకుని పురస్కరించికుని మండల కేంద్రంలో మంగళవారం పార్టీ నాయకులు,కార్యకర్తలు విడుతల వారిగా నిర్వహించిన విజయోత్సవ సంబురాల్లో బాగంగా బాణాసంచకాల్చి పార్టీకి జైకొడుతూ సంబురాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వేర్వేరు కార్యక్రమాల్లో యూత్‌కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు అయ్యప్పరెడ్డి, మాజీ జడ్పిటీసీ ఎచ్ వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, రత్నపురం యాకయ్య, గుండ్లపల్లి యాకయ్య, కుమ్మరికుంట్ల మౌనేందర్, వరిపెల్లి పూర్ణచందర్, చీకటి జగదీష్, రావుల సతీష్, పులి నర్సయ్య, కిషన్‌నాయక్, ఆకుల కోంరెల్లీ, సలుగు వీరేష్, ఎచ్ మల్లేష్, బాస్కర్ నాయక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

**దంతాలపల్లిలో...........**

మహాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రేస్‌పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ బారీ మెజారీటితో గెలుపొందటంతో మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు బట్టు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం విజయోత్సవ సంబురాల్లో బాణాసంచా కాల్చిసంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రేస్ పార్టీ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి గురుపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి, ఎంపిటీసి ఫోరం రాష్ట్ర ఫోరం కార్యదర్శి కొమ్మినేని సతీష్, దంతాలపల్లి ఎంపిటీసి సభ్యులు నెమ్మది యాకయ్య, మండల నాయకులు పొన్నోటి బాలాజీ, హరికృష్ణ, బొడ్డుపల్లి వెంకన్న,యూత్ అధ్యక్షులు బెల్లి సంపత్, మాజీ ఉపసర్పంచ్ బొల్లు వీరన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో.......**

మహాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రేస్‌పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ బారీ మెజారీటితో గెలుపొందటంతో మండల కేంద్రంలో మంగళవారం విజయోత్సవ సంబురాల్లో బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల గ్రామపార్టీ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, సతీష్, మహేందర్‌రెడ్డి, కట్టయ్య, రాము, సలీం, మురళి, రాంరెడ్డి, రాజేష్, వేణు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో.....**

మహాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రేస్‌పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ బారీ మెజారీటితో గెలుపొందటంతో మండల కేంద్రంలో మంగళవారం విజయోత్సవ సంబురాల్లో బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. అనంతరం జిల్లాపార్టీ నాయకులు లింగారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నగూడూరులో.......**

మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్ భారీ విజయం సాదించడంతో మంగళవారం మండలకేంద్రంలోని కాంగ్రేస్ నాయకులు రంగులు చల్లుకొని బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు తినిపించుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ సంబురాల్లో మండల నాయకులతో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









## ఎంపి కడియం కావ్యకు శుభాకాంక్షలు

పోచమ్మ మైదాన్, జూన్ 04, ప్రభాతవార్త

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రత్యర్థులను చిత్తుగా ఓడించి 2,20,339 భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ ఎంపి డాక్టర్ కడియం కావ్యకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మొట్టమొదటిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ గుండా ప్రకాశరావు మర్యాద పూర్వకంగా కలిసి ఎంపి కావ్యకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు ఉన్నారు.



## చంటి భద్రయ్యను పరామర్శించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షుడు భద్రయ్య

వెంకటాపూర్, జూన్ 4, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సీనియర్ దళిత నేత చంటి భద్రయ్య మాతృమూర్తి చంటి నర్సమ్మ (90) ఇటీవల అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య వెంకటాపూర్ కు చేరుకొని మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కృష్ణ యాదవ్, మండల అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు జక్కరాజు నారాయణ రావు, పెరుక



కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అక్రమ ఇసుక రవాణ ట్రాక్టర్ పట్టివేత



చిన్నగూడూరు, జూన్4, ప్రభాతవార్త

మండలకేంద్రం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఝూన్సీ తెలిపారు. అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## స్వయం ఉపాధిలో యువత రాణించాలి : ఎమ్మెల్యే

నర్సింహులపేట, జూన్ 4, ప్రభాతవార్త



యువత స్వయం ఉపాధిరంగలో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో శ్రీవెంకటేశ్వర ఆగ్రిమాల్ పర్టిలైజర్, ఎరువులు, సీడ్సు షాపులను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ....యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తనకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్, నాయకులు రాజశేఖర్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, నరేష్, లచ్చు, వీరన్న, నగేష్, రామోజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును పరిశీలించిన సిపి

వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:

మంగళవారం ఏనుమాముల మార్కెట్‌లో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు వేళ పోలీస్ బందోబస్తూ ఏర్పాట్లను కూడా పోలీస్ కమీషనర్ అధికారులతో పరిశీలించారు. ముఖ్యంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కనీస వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమీషనర్ అధికారులను అదేశించారు.



# ఆగని అక్రమ మట్టి రవాణా

## పట్టపగలే జేసిబితో చెరువులో నుంచి మట్టి రవాణా

## అధికారుల పర్మిషన్ ఉందంటూ తవ్వకాలు

నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండల పరిదిలో అక్రమార్కుల అక్రమ మట్టి రవాణా ఆగడం లేదు. మట్టి కోసం వారు గ్రామాల్లోని చెరువులనే టార్గెట్ చేస్తున్నారు. రాజకీయ పరపతితో కొందరు కాంట్రాక్టర్లు అనుమతులు లేకున్నా అక్రమంగా మట్టి రవాణా చేస్తూ చెరువులను ప్రమాదభరితంగా మారుస్తున్నారు. ఈ అక్రమ మట్టి తవ్వకాలను స్థానిక ప్రజలు అడ్డుకున్నా అక్రమ మట్టి రవాణా మాత్రం ఆపడం లేదు. మండల పరిదిలో అక్రమ మట్టి రవాణాపై పత్రికల్లో సైతం కథనాలు వస్తున్నా అక్రమార్కుల ఆగడాలు ఆపడం లేదు, అధికారులు నిఘా పెంచి చర్యలు తీసుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ప్రభుత్వం మారినా అక్రమ మట్టి దందా ఆగడం లేదని అంటున్నారు. మండలంలోని పులిగిల్ల గ్రామంలోని తుమ్మలకుంట చెరువులో గురువారం పట్టపగలే జేసిబితో మట్టిని తవ్వుతూ టిప్పర్లతో రవాణా చేస్తున్నారు. గ్రామంలోని గ్రామస్తుడు అడ్డుకొని ప్రశ్నించగా అధికారుల పర్మిషన్ ఉందంటూ అక్కడున్న సూపర్వైజర్ అడిగిన గ్రామస్తునితో వాగ్వివాదానికి దిగాడు. గ్రామస్తులను సైతం లెక్క జేయకుండా అక్రమంగా చెరువుల్లోంచి మట్టి తవ్వుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**అక్రమ తవ్వకాలు ఆపాలి - ఇనగాల సాంబయ్య,పులిగిల్ల గ్రామస్తుడు**

అనుమతులు లేకుండా గ్రామంలోని తుమ్మలకుంట చెరువులో నుండి నాలుగు రోజుల నుండి మట్టి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని గ్రామానికి చెందిన ఇనగాల సాంబయ్య తెలియజేస్తున్నారు. జేసిబీతో చెరువును లోతుగా తవ్వుతూ చెరువును ప్రమాదకంగా మారుస్తున్నారని ఆపే ప్రయత్నం చేసినా ఆపడం లేదంటూ సదరు కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్మిషన్ ఉందటూ తనపై దర్పషలాడుతున్నట్టుగా ఆయన ఆరోపిస్తూ సంబంధిత అధికారులు అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.





# ప్రజల కష్టాల్లో తోడుండేది కమ్యూనిస్టులే

కారేపల్లి, జూన్ 4,, ప్రభాతవార్త : అధికారం, గెలుపు, ఓటములు పక్కనపెట్టి ప్రజల కష్టాల్లో తోడుండేది కమ్యూనిస్టులే అని సీపీఐ ఎం జిల్లా కార్యదర్శినున్నా నాగేశ్వరరావు అన్నారు. కారేపల్లి మండలం గాదెపాడులో మంగళవారం సీపీఐ ఎం సీనియర్ నాయకులు భూక్యా జగ్యా సంస్మరణ సభ ఎండీ. ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగింది ఈ సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికార పీఠంపై ఎవరున్నా పేదల సమస్యలను, పాలకవర్గ తప్పులను ఎత్తిచూపే సత్తా సీపీఐ ఎం కు ఉందన్నారు. సమసమాజ స్థాపన ప్రజాచైతన్యంతో సాధ్యమన్నారు. ప్రలోభాలకు లొంగని వాడే అవినీతిపై పోరాడగలడు, నిలదీయగలడన్నారు. సీపీఐ ఎం కార్యకర్తగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తుదివరకు పార్టీపై విశ్వాసం ఉంచిన నిజమైన నాయకుడు జగ్యా అని కొనియాడారు. మూడు పర్యాయాలు మత్స్యసహకార సంఘం అధ్యక్షులు ఉండి అందరిని ఏకతాటిపై నడిపిన క్రమశిక్షణ కల్గిన వ్యక్తి అని అన్నారు. తన కుటుంబాన్ని సైతం అదే క్రమశిక్షణలో సాగేలా తీర్దిదిద్దారని తెలిపారు. అంతకుముందు జగ్యా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటా సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, బానోత్ బస్సిలాల్, భూక్యా లక్ష్మన్, కేసగాని రాంమ్మూర్తి, కరపటి సీతారాములు, వీరబోయిన వీరన్న, ఎంపీటీసీ భూక్యా సోనీజామ్లా, మాజీ సర్పంచ్ కేలోత్ స్వప్న సూర్యకుమార్, గ్రామస్తులు జంపాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, భూక్యా పూర్యా, సోమ్లా, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# జేవీఆర్ ఓసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## ఐఎటియుసి నాయకులు

సత్తుపల్లి, జూన్ 04, ప్రభాతవార్త: సత్తుపల్లి జేవీఆర్ ఓసీ ఉద్యోగులు మరియు పివిఆర్ కాలనీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జలగం వెంగళరావు ఓసి ప్రాజెక్టు అధికారి ప్రహల్లాద్‌ను మంగళవారం ఐఎన్‌టియుసీ నాయకులు కలిసి వివరించారు. జేవీఆర్ ఓసీ డంపర్స్ పార్కింగ్ యార్డ్ ఎక్స్‌టెన్షన్ చేయించాలని, డంపర్ల మరమ్మతులకు సంబంధించిన స్పేర్‌పార్ట్స్ అందించాలని, ఓవర్ మెన్ రూమ్ ఎక్స్‌టెన్షన్ నూతన డీజిల్ బ్రోజర్ ప్రారంభించాలని, ఉద్యోగులకు షేడ్లు పెంచాలని, ఇన్సెంటివ్ తదితర ఇతర సమస్యలు పరిష్కరించాలని పీవోను కోరడం జరిగింది. అదే విధంగా సత్తుపల్లి ఉద్యోగులు నివశించే పీవీఎన్ కాలనీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, సూపర్ బజార్, కమ్యూనిటీ హాల్, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్, వాకింగ్ పార్క్, ఓపెన్ జిమ్ పార్కు, కాలనీ కాంపౌండ్, చుట్టూ లైటింగ్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికుల సమస్యలపై పీవో ప్రహ్లాద్ స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఐఎటియుసీ నాయకులకు హామీ ఇచ్చారు. పీవోను కలిసిన వారిలో ఐఎన్‌టియుసీ బ్రాంచ్ నాయకులు బట్టి విక్రమార్క, తీగల క్రాంతి కుమార్, నాగ ప్రకాష్, ఫిట్ సెక్రటరీ రామారావు, సురేష్, లింగమూర్తి, నరేష్, నాగ ప్రకాష్, కోటి , ఐవి రెడ్డి, గాదె వెంకటేశ్వర్లు, రామస్వామి, కె. శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద టిడిపి జనసేన ర్యాలీ



కారేపల్లి, జూన్ 4, ప్రభాతవార్త : సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద టిడిపి నేత విశ్వనాథపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బొగ్గారపు ముఖర్జీ జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వాహించారు ఏపీలో టిడిపి అధినేత కూటమిల ఆధ్వర్యంలో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ విజయాన్ని సాధించిన క్రమంలో నేతలు కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ నృత్యాలు చేస్తూ విశ్వనాథపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధికార ప్రతినిధి మండెపూడి శ్రీనివాసరావు బొగ్గారపు ముఖర్జీలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో నియంత పాలనకు స్వస్తి పలుకుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కై అనే ఆయుధంతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు అన్నారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతో సాధ్యమవుతుందని భావించిన అన్ని వర్గాల వారు టిడిపి కూటమికి బ్రహ్మరథం పట్టారన్నారు ప్రజలను ఇబ్బంది పెట్టిన మంత్రులు సైతం ఓడిపోయారని అన్నారు. అధికార మదంతో ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో వ్యక్తిగత దూషణలతో చంద్రబాబును ఘోరంగా అవమానపరిచారని ఆ సందర్భంగా మరల ముఖ్యమంత్రిగా మాత్రమే ఈ సభలో అడుగుపెడతానని చంద్రబాబు శపదం చేశారని, నేడు ఆ శపదాన్ని నిజం చేస్తూ అత్యధిక స్థానాలలో విజయం త సాధించారన్నారు. తెలంగాణలో స్థానిక కారణాల వల్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసిన రామ సహాయం రఘురామారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సాయిని శ్రీకాంత్ రాకేష్ అంజయ్య హలవత్ పండు అక్కినపల్లి రవి తాతా వేణు జనసేన నాయకులు బానోత్ పండు పోగాకు సాయి వంశి పాల్గొన్నారు.

## సంక్షేమానికి పథకాలకు ప్రజలు ఆమోదం

కారేపల్లి, జూన్ 4,, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి తమ ఆమోదం తెలిపారని మాజీ మండల రైతుబంధు కన్వీనర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోత్ శ్రీను నాయక్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందన్నారు. 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేయడంతో పాటు, ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని, అందుకే ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మన రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతోందని, ఆగస్టు 15 కానుకగా రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా శ్రీను నాయక్ పేర్కొన్నారు.

## తల్లాడలో కాంగ్రెస్ సంబరాలు

తల్లాడ, జూన్ 04, ప్రభాతవార్త

ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల మండల కేంద్రమైన తల్లాడలో కాంగ్రెస్ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆధ్వర్యంలో రఘురామిరెడ్డి విజయానికి కృషిచేసిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లాడలో మండలంలో కాంగ్రెస్‌కు 12 వేల మెజార్టీ

తల్లాడ, జూన్ 04, ప్రభాతవార్త

మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ అభ్యర్థి సాధించిన మెజార్టీ కంటే ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 12 వేలకు మెజార్టీ రావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ఊహించిన దాని కంటే ఎక్కువ మెజార్టీ రావడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

## కుట్టు మిషన్ వితరణ

తల్లాడ, జూన్ 04, ప్రభాతవార్త

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వారి కుమారుడు ధనుంజయరెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం లయన్ మిత్రులు ఎస్‌కె. కమల్ సంయుక్తంగా నిరుపేద మహిళ అల్లాపాషా జీవనోపాధి కొరకు కుట్టు మిషన్‌ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ ట్రెజరర్ కర్నాటి లక్ష్మారెడ్డి, ఎస్‌కె. కమల్, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, గుర్రాల రామబ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.